

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# ఓల్గా రాజకీయ కథలు – స్త్రీవాదం

## (OLGA RAJAKEEYA KATHALU – SRIVADAM)

**[1]Dr. Marke Poloneyes and [2]S Rakesh**
[1]Assistant Professor, Head, Department of Telugu & Principal
University P.G Centre Kollapur, Palamuru University Mahabubnagar, Telangana
[2]Junior Lecturer in Telugu, Government Junior College Boys Mahabubnagar,Mahabubnagar District, Telangana, India

తెలుగు సాహిత్యం క్రీ॥శ॥11వ శతాబ్దిలో ప్రారంభమైనప్పటికీ, స్త్రీల గొంతు వినబడడం క్రీ॥శ॥20వ శతాబ్దిలో ప్రారంభమైంది. 15వ శతాబ్దిలో తాళ్ళపాక తిమ్మక్క నుంచి 19వ శతాబ్దిలో తరిగొండ వెంకమాంబ వరకు చెదురుమదురుగా కవయిత్రులు కనిపిస్తారు. మొల్ల, రంగాజమ్మ, ముద్దుపలని వంటివారు సాహిత్య చరిత్రలో విశిష్టస్థానం కూడా సంపాదించుకున్నారు. సంస్కరణ, జాతీయ, కాల్పానిక, అభ్యుదయ ఉద్యమాల్లో కవయిత్రుల సంఖ్య పరిమితంగానే ఉన్నప్పటికి, ఆ కవిత్వం కూడా 'సొంతగొంతుక'లో నుండి వచ్చినది కాదు. పురుషుల భావజాలాన్ని సిద్ధాంతాలను కవితారీతులను అనుసరిస్తూ వచ్చిన కవిత్వమే.

తెలుగుసాహిత్యంలో జాతీయోధ్యమ, కాల్పానిక, అభ్యుదయ, విప్లవ కవిత్వోద్యమాల తర్వాత అత్యంత ప్రభావం చూపిన ఉద్యమం స్త్రీవాద కవిత్వోద్యమం. 1985 నుండి స్థిరపడి క్రమంగా అన్ని ప్రక్రియలకూ విస్తరించిన ఉద్యమం స్త్రీవాద కవిత్వోద్యమం. ఆంగ్లంలో ఫెమినిజం (Feminism) అన్న పదానికి సమానార్థకాలుగా "స్త్రీవిముక్తి" అనీ 'స్త్రీ స్వేచ్ఛా ఉద్యమం' అనీ 'స్త్రీవియోచనోద్యమం' అనీ రకరకాల పేర్లు వాడుకలో ఉన్నాయి. అయితే వీటన్నిటి తర్వాత వచ్చిన స్త్రీవాదం అన్నదే ఈనాడు ప్రచారంలో ఉంది. స్త్రీవాదం గురించి ప్రాచ్యపాశ్చాత్యులు నిర్వచనాలు చేశారు. అవి-

స్త్రీవాదం నిర్వచనం : స్త్రీవాద రచయిత్రులు, విమర్శకులు స్త్రీవాదాన్ని అనేకరకాలుగా నిర్వచించారు. వీటిని నిర్వచనాలకంటే వివరణాత్మక రూపంలో ఉన్న వ్యాఖ్యానాలని చెప్పవచ్చు.

ఫెమినిస్టు స్టడీ సర్కిల్ స్త్రీవాదానికిచ్చిన నిర్వచనం: సమాజంలోనూ, కుటుంబంలోనూ, పనిలోనూ స్త్రీలు గురౌతున్న అణచివేత, దోపిడీకి సంబంధించిన అవగాహన కలిగి ఉండి, ఈ పరిస్థితి మార్చడానికి స్త్రీలు, పురుషులు చేపట్టే చైతన్యవంతమైన కార్యక్రమం.

ఓల్గా : స్త్రీవాదం కొన్ని విషయాలను ముందుకు తెచ్చి చర్చకు పెట్టింది. పితృస్వామ్యం, జండర్, అణచివేత, ఇంటిచాకిరీ స్వభావం మొదలైన ఎన్నో విషయాల గురించి కొత్త ఆలోచనలు రేపింది. సమాజంలో స్త్రీ, పురుషులు ఎలా నిర్వచింపబడతారనే దానిమీద ఆధారపడి సమాజంలో రకరకాల విషయాలు రూపొందుతాయని, మిగిలిన విషయాలన్నిటికీ నిర్థిష్టమైన స్వరూప స్వభావాల నిచ్చేంత ప్రధానమైన విధానం జండర్ విధానమనీ, స్త్రీవాదం చెపుతోంది. స్త్రీవాదం, స్త్రీలగురించి ఈ సమాజపు నిర్వచనాలను తిరస్కరించాలనీ, స్త్రీలు తమను తాము కొత్తగా నిర్వచించుకోవాలనీ ప్రతిపాదిస్తుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

డా॥ కాత్యాయినీ విద్మహే ఇలా వివరించారు : స్త్రీపురుషుల మధ్య అసమానతలున్నాయని, వాటి కారణంగా కుటుంబం లోనూ, సమాజంలోనూ స్త్రీలు అణచివేతకు, పీడనకు గురువుతున్నారని తెలిసి, ఆవిధమైన స్త్రీల జీవితాలను, అనుభవాలను వస్తువుగా చేసి రాస్తే అది స్త్రీవాద కవిత్వం.

**Corline Ramazangolu:** Feminism was intended to develop as universal theory to show women the nature of our oppression and as an international political practice to achieve our liberation.

**Barbara Smith:** "Feminism is a Political theory and practice to free all women; women of colour, working-class women, poor women, physically challenged women, lesbians, old women as well as write economically previlliged hetero sexual women, any thing less than this is not feminism, but merely female self-aggrandizement.

స్త్రీవాద కథలు – స్త్రీవాదం : స్త్రీవాద కథలు వ్రాసిన వారిలో ప్రముఖంగా చెప్పుకోదగ్గవారు ఓల్గా, కొండేపూడి నిర్మల, కుప్పిలి పద్మ, ముదిగంటి సుజాతారెడ్డి గారు ప్రముఖులు.

ఓల్గా రాసిన 'రాజకీయ కథలు' అనే కథాసంపుటి 1993లో ప్రచురింపబడింది. ఎన్నో అభ్యుదయకరమైన ఆలోచనలలో ఉద్యమాలు నడిపి, కొన్ని హక్కులు కూడా సంపాదించుకున్న తర్వాత ప్రజాతంత్ర సమాజంలో స్త్రీల పరిస్థితి ఎలావుందో వారు తోటి స్త్రీలతో, సమాజంలో ఏరకమైన సంబంధాల్ని కలిగి ఉన్నారో విశ్లేషించేవి "రాజకీయ కథలు" పేరు చూడగానే ఈ కథలు "రాజకీయకథలు" అనుకుంటారు. ఇవి నాయకులకు, దేశానికి సంబంధించిన రాజకీయ కథలు కావు. ఏరాజకీయ కుట్రలైతే స్త్రీలపై అమలుజరిగాయో, ఆరాజకీయ అణచివేతకు వ్యతిరేకంగా రాసిన కథలు ఇవి. స్త్రీల పోరాటానికి ప్రత్యేకమైన రాజకీయ దృక్పథం అవసరం అని చెప్పడానికే 'ఓల్గా' గారు ఈ కథల సంపుటికి 'రాజకీయ కథలు' అని పేరు పెట్టారు.

ఓల్గా మాటల్లోనే చెప్పాలంటే, ఇంత వరకూ మనం కుటుంబానికి పరిమితమైనవే అనుకుంటున్న విషయాలన్నీ రాజ్యం మన మీద చాలా పకడ్బందీగా కనబడకుండా విధించిన ఆంక్షలన్నీ మనకు అర్థమయ్యాక మన జీవితాలలో ప్రతి చిన్నవిషయమూ రాజకీయమేనని తెలుస్తుంది అంటారు.

తరతరాలుగా కొనసాగుతున్న స్త్రీల అణచివేతలో ప్రతీదీ సాధారణ విషయం అయిపోయింది. స్త్రీల శరీరాల చుట్టూ, సౌందర్యం చుట్టూ పురుషాధిక్య సమాజంలో అల్లబడిన రాజకీయ భావజాలం వెనుక ఎంతగా కనబడని హింస ఉందో, ఎంత రాజకీయ కుట్రవుందో ఓల్గాగారు స్త్రీవాద దృక్పథం నుండి ఆలోచించారు. ఈ సంపుటిలో పన్నెండు కథలు ఉన్నాయి. అవి 1. సీతజడ, 2. కళ్ళు, 3. ముక్కుపుడక, 4. నోర్ముయ్, 5. రాతిగుండెలు, 6. ఒక రాజకీయ కథ, 7. ఆర్తి, 8. పెళ్ళి, 9. భద్రత, 10. గోడలు, 11. ఎన్నికలలో, 12. ఏం చెయ్యాలి.

1.సీతజడ : పితృస్వామ్యం ప్రచారం చేసే జండర్ సంబంధాలు. ఆడపిల్లల జుట్టుకు సంబంధించిన విషయాలు బలంగా మన సమాజంలో ప్రచారమవుతూ ఉంటాయి. ఈ విషయాన్ని 'సీతజడ' అనే కథలో ఓల్గా బహిర్గతం చేశారు. ఆడదానికి తలకట్టు సింగారం అనే పాతతరం ఆలోచననూ, అంతిమంగా సీత అనే పాత్ర అస్తిత్వాన్ని నియంత్రించిన తీరును

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

దాన్నుంచి బయట పడటం కోసం సీత చేసిన ఆలోచనని ఈ కథ ప్రతిఫలిస్తుంది. కేవలం జుట్టు విషయంలోనే స్త్రీ ఎన్ని నిర్బంధాల్ని, ఆంక్షల్ని ఎదుర్కోవలసి వస్తుందో బాల్యం నుండి ముసలితనం వరకూ ఆమె జుట్టుపై ఎంతమంది ఎన్ని రకాలుగా పెత్తనం చేస్తారో జుట్టుపట్ల గల భావజాలం ఎంత బలంగాఉందో 'సీతజడ' కథలో మనం చూడవచ్చు. ఫలానా తరహాలో తన జుట్టు ఉండాలని సమాజం రకరకాల రూపాలలో నిర్వచిస్తూ ఉన్న వైనాన్ని కూడా ఈ కథ చర్చకు పెడుతోంది. జుట్టు ఎలా ఉండాలో అనే విషయం మీద వ్యక్తికి పూర్తి స్వేచ్ఛ ఉండాలి. ఎందుకంటే అది పూర్తిస్థాయిలో వైయుక్తికాంశం. అయితే అది సామాజికాంశంగా మారడం వెనుక పితృస్వామ్య నియంత్రణ అనివార్యంగా ఉందని, పురుషస్వామ్య రాజకీయాలు అనివార్యంగా ఉన్నాయని గ్రహించడం కూడా కష్టం కాదు.

2.కళ్ళు : "కళ్ళు" నోరు లాంటి అవయవాలు పురుషునితోపాటు స్త్రీకి కూడా ఉన్నప్పటికీ స్త్రీలవాటిని పురుషుడి లాగా ఉపయోగించుకోలేరు. నా కళ్ళు అందమైనవి, కానీ ఏం లాభం రాముడివి చింతాకంత కళ్ళు. చీకిరి కళ్ళు, కానీ మా ఊళ్ళో వాడు చూసిన వింతల్లో ఉందో వందో వంతు కూడా నేను చూడలేదు. అలా దిక్కులు చూస్తావేం అని, తలొంచుకునడువు, నేలమీద చూడు, అంటూ మొట్టికాయలు వేస్తుంది అమ్మ. మనవంటిని మనం సరిగా చూసుకోకూడదు. ఆడవాళ్ళకు తొందరగా కళ్ళవెంబడి నీళ్ళురావాలి. కళ్ళు మూసుకోవాలి, నోరు మూసుకోవాలి. ఎక్కడెక్కడి వన్నీ నీకళ్ళకే కనిపిస్తాయేమిటే అంటుంది అమ్మ. అమ్మ కళ్ళకు ఏమి కనిపించవు. కనిపించిన వాటి గురించి అమ్మ పట్టించుకోదు. ఆడవాళ్ళకళ్ళు ఇలా ఎందుకుంటాయో – ఈవాక్యాలన్నీ కళ్ళు కథలోవి. వ్యవస్థ నియంత్రణ స్త్రీల విషయంలో ఎంత ఎక్కువగా ఉంటుందో ఈవాక్యాల ద్వారా తెలుస్తుంది. స్త్రీలవిషయంలో తలొంచి నడువు, నేలమీద చూడు, అనే ఆంక్షలు పితృస్వామ్య నాదాలవుతాయి. మన కళ్ళకు ఏమి కనపడ్డా సరే మనం ఏం అనకూడదని వాళ్ళకు వాళ్ళు తమ సహజాతాలను, సంవేదనలను అణచివేసుకునేటట్లు చేయడం పితృస్వామ్యకుట్ర. ఈ కుట్రను 'కళ్ళు' కథవెలికి తీస్తుంది. స్త్రీ సహజాతాల అణచివేతకు సంబంధించిన ఆవేదన ఈ కళ్ళు కథలో రచయిత్రి ధ్వనింపచేశారు.

3.ముక్కుపుడక : ఈ కథలో 'సీతజడ' కథలోని జడలాగ "ముక్కుపుడక" కథలో ముక్కు అనే శరీరాంగం కీలకాంశం అవుతుంది. రమ అనే అమ్మాయికి ముక్కు మీద మచ్చ పెళ్ళికి అడ్డం అయింది. అందుకని పెద్దవారు ప్లాస్టిక్ సర్జరీ చేయించారు. అయితే తర్వాత వచ్చిన పెళ్ళిసంబంధం తాలూకు పెళ్ళికొడుకు ఆమచ్చకు కారణమైన ముక్కుని మళ్ళీ కుటించి ముక్కుపుడక పెట్టుకోవాలని అంటాడు. ఈ నమూనా ముక్కు మిగతా స్త్రీల విషయంలో ఒకానొక దిగులుకు కారణం అయింది అంటే ఆశ్చర్యమేమీకాదు. ఈ దిగులు నుండి ఎటువండి సందేహం లేకుండా బయటడిన రమ నేను ముక్కు కుట్టించుకోను. ఈ పెళ్ళి ఆగిపోయినా సరే అని ప్రకటించగలుగుతుంది. శారీరకంగా స్త్రీలు తమ శరీరాలపై ఏమాత్రం తమకు నియంత్రణ లేదని పితృస్వామ్యం ప్రచారం చేసే తీరు ఈ కథలో ప్రతిఫలిస్తుంది.

4.నోర్ముయ్ : ఈ కథలో కూడా స్త్రీల సహజాతాలను, భావప్రకటనాభిలాషను అణచివేస్తున్న తీరు ప్రతిఫలిస్తుంది. ఈ కథలో పిట్టల అరుపులకు లేగదూడల గంతులకు, చిందులు వేసే జానకి ఇప్పుడు తన ఎదురుగా ఎంత సంబరం జరుగుతున్నా చిరునవ్వుతో నిశ్శబ్దంగా నిలబడటంలోని పర్యవసానం జానకి సహజాతాన్ని అణచివేయడమే. తను మాట్లాడాలని కోరుకున్న భర్త ఆ తరువాత నోర్ముయ్ – ఆడదానికి అంత నోరు పనికి రాదు. అని మందలించడంలో ఉన్న అధికారం ప్రదర్శన జానకిలో తెచ్చిన మార్పును ఈ కథ సంకేతిస్తుంది. మాటలు తలకాయలో పుడ్తాయని గ్రహించిన జానకి, ఆపెయ్యడం కోసం చేసిన కృషితో మాటలు పుట్టడం క్రమంగా తగ్గిపోతుందని గ్రహించలేకపోతుందంటారు రచయిత్రి. పెళ్ళయ్యాక భర్తకోసం మళ్ళీ మాట్లాడ్డం నేర్చుకుంది. కానీ జానకి చిలక కాదు. మనిషి ఆమె మరికొన్ని విషయాలు అడగడం, మాట్లాడడం మొదలుపెట్టేసరికి భర్తకుకూడా చిరాకు మొదలై చివరకు 'నోర్ముయ్' ఆడదానికంత నోరు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

పనికిరాదంటాడు. ఆడదానివి నోరు మూసుకునిపడుండు అని అంటాడు. భర్త ఈ మాటలన్నరోజు జానకి పిచ్చిగా నవ్వింది. సమాజంలో అన్ని వర్గాలు అంతిమంగా స్త్రీలకు వాయిస్ లేకుండా చేసిన క్రమాన్ని ఈ కథ చిత్రించింది. స్త్రీలమాటల మీద ఉండే నియంత్రణ వాళ్ళ జీవితాన్ని ఆలోచననీ ఎలా సంకుచితం చేస్తుందనేది ఈ కథలో కనపడుతుంది.

5.రాతిగుండెలు : స్త్రీల వక్షస్థలం పట్ల మగవాళ్ళకున్న ఆకర్షణ, వాటివల్ల స్త్రీల జీవితంలోని వివిధ స్థాయిల్లో ఎదుర్కొనే లైంగిక వేధింపులు, వారి మాతృత్వ భావజాలం వీటన్నింటి వల్ల స్త్రీలు శరీరంపై విరక్తి పెంచుకోవడం వారి నిస్సహాయత, నిర్లిప్తత ఎలా ఉంటాయో 'రాతిగుండెలు' కథ వివరిస్తుంది.

6.ఒక రాజకీయ కథ : ఆఫీసుల్లో, ఫ్యాక్టరీల్లో పనిచేస్తూ ఉత్పత్తి క్రమంలో ప్రమాదానికి గురై అంగవైకల్యం పొందిన కార్మికుల రక్షణకు, నష్టపరిహారం ఇచ్చేందుకు చట్టాలు, యూనియన్‌లు, ఉద్యమాలు ఉన్నాయి. సమాజ మనుగడకు, అంతే ముఖ్యమైన పునరుత్పత్తి క్రమంలో ప్రమాదానికి గురైన స్త్రీలకు అలాంటి భద్రతలేకపోగా, అవమానాలు, చీత్కరింపులు ఎదురవడంలోని ద్వంద్వనీతిని, పునరుత్పత్తి క్రమానికి ఏమాత్రం విలువనివ్వని సామాజిక నీతిని 'ఒక రాజకీయ కథ' ప్రశ్నిస్తుంది. పెళ్ళిరోజు పీటల మీద కూర్చొని 'నాతిచరామి' అంటే చెప్పిన మాటలకర్థం – పిల్లల్నికని, అతని వంశాన్ని నిలబెట్టినపుడే నిలుస్తుంది. లేకపోతే లేదు. అంటే అతనితో పిల్లల్ని కని వారిని సంరక్షించే ఉద్యోగమే పెళ్ళి. అలా పిల్లల్ని కనలేనపుడు ఆమెను ఉద్యోగం లోంచి అవలీలగా తీసేసి మరొకర్ని ఆస్థానంలో భర్తీ చేస్తారు. కాని పెళ్ళిని ఉద్యోగం అంటే ఒప్పుకోరు. దాన్ని దాచి మభ్యపెట్టి ప్రేమ, అనురాగం, దాంపత్యం లాంటి పదాలతో స్త్రీలను పరోక్షంగా నియంత్రణకు గురిచేస్తారు. ఎందుకీ మోసం? ఎందుకంటే ఉద్యోగం అంటే హక్కులడుగుతారు. ప్రతిఫలం, బోనస్సు లడుగుతారు. కాని ఇది దాంపత్యమంటే, ఇది పాతివ్రత్యమంటే ఇది మాతృత్వమంటే ఒళ్ళు విరుచుకుని సేవలు చేస్తారు. ఏమీ అడక్కుండా ఇచ్చిన దాంతో తృప్తి పడతారు. ఇన్ని లాభాలుండగా దీన్ని 'పెళ్ళి' అనక ఉద్యోగమనో, వ్యాపారమనో ఎందుకంటారు అంటూ ఆడవాళ్ళ చాకిరిని, ప్రతిఫలాక్ష లేని వాళ్ళ సేవలను పెళ్ళి పేరుతో సమాజం ఎలా దోపిడి చేస్తుందో చెప్తూ–ఓల్గా పెళ్ళి వెనుక దాగిన స్వార్థపూరితమైన మోసాన్ని బట్టబయలు చేస్తారు. ఒక కార్మికుడిగా మధుసూధన్ ఫ్యాక్టరీలో ప్రమాదానికి గురై అతని చేతికి దెబ్బ తగిలితే అతనికి అండగా ఎంతో మంది యూనియన్ తరుపున వచ్చి పరామర్శిస్తారు, ధన సహాయం అందిస్తారు. అతని ఉద్యోగం పోకుండా అడ్డుపడతారు, యూనియన్ ద్వారా కాంపంన్సేషన్ ఇప్పిస్తారు. ఇవన్నీ ఉత్పత్తి కార్యక్రమంలో ఉన్నప్పుడు యాక్సిడెంట్ అయి పనికిరాకుండా పోయినందువల్లనే ఆ చేయి అన్ని రాయితీలు పొందింది.మధుసూధన్ భార్య కూడా 'పునరుత్పత్తి' కార్యక్రమంలోనే తన గర్భసంచిని కోల్పోయింది. అయితే ఆమెకు ఈ సమయంలో ఎవరూ అండగా నిలబడలేదు.

ఆమె ఒంటరి అయిపోయింది. ఎవరి దగ్గరినుండి ఓదార్పుకు కూడా నొచుకోలేక పోయింది. ఆ క్రమంలో భార్య స్థానాన్ని కూడా కోల్పోయింది. అయినా ఆమె తరుపున నిలబడి అడగడానికి ఎవ్వరూ లేరు. స్త్రీలకు జరిగిన అన్యాయాలకు స్పందించి పనిచేసే ఏ సంఘాలు లేనందు వల్లే ఇటువంటి పరిస్థితి వాళ్ళకు కలుగుతుందని ఆమెకు అర్థమౌతుంది. ఆడవాళ్ళంతా ఐక్యం కాకుండా వాళ్ళని విడదీసి సాధించే పురుషస్వామ్య భావజాలాన్ని బద్దలు కొట్టవలసిన అవసరాన్ని ఈ కథలో 'ఓల్గా' గారు చాలా స్పష్టంగా చెప్పారు. పెళ్ళి, సంతానమే ఆడదాని జీవితానికి సార్థకత నిస్తాయనే భావజాలాన్ని బద్దలుకొడుతూ తమ గుర్తింపు కోసం ఆడవాళ్ళు పోరాటంలో ఎలా భాగస్వాములౌతారో ఆ వైనాన్ని ఓల్గా 'ఒక రాజకీయకథ' లో నిర్ద్వందంగా చెపుతారు. ఆడవాళ్ళందరూ ఒకటిగా ఎందుకు లేరు? తల్లులుగా భార్యలుగా కూతుళ్ళుగా, అత్తలుగా, కోడళ్ళుగా, ఆడబిడ్డలుగా ఎందుకు విడిపోయారు. ఎవరు విడగొట్టారు? దాంపత్యం పేరిట, మాతృత్వం పేరిట ఎందుకింత మోసం చేస్తున్నారు? ఈ మోసం ఎవరికే లాభాలను ఆర్జించి పెడుతుంది. అనే విషయాలకు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

సమాధానాలు అన్వేషించి వాటిని మొత్తం స్త్రీజాతికి తెలియ చెప్పాలి. వాళ్ళందరిని సంఘటతం చేయడంలో తన జీవిత గమ్యం ఉందని ఆమె నిర్ణయించుకుంటుంది. ఈ నిర్ణయానికి రావడంలో కొంత నాటకీయత ఉన్నప్పటికీ, తెలుగుకథాసాహిత్యంలో కార్మికుడు ఉత్పత్తి చరిత్రకుధీటుగా, స్త్రీ పునరుత్పత్తి క్రమాన్ని గురించి చర్చకు పెట్టడం, అది కూడా చాలా సాధికారంగా ఆ విషయాన్ని చర్చించటం, ఇదే మొదటిసారి అని చెప్పవచ్చు.

స్త్రీవాద కవితలను స్త్రీల స్వంత సమస్యలు, స్వంత అసౌకర్యాల అనుభూతుల గొడవలూ అని కాకుండా వాటిని సమస్యలుగా గుర్తించాలి. స్త్రీవాదం లైంగికత్వాన్నీ, సంతానోత్పత్తినీ సామాజిక పునాదిలో భాగంగా చూస్తుంది. స్త్రీల లైంగికత్వం మీదా, సంతానోత్పత్తి మీదా ఎలాంటి ఆంక్షలూ, నిర్బంధాలూ ఉన్నాయనే దాన్ని బట్టి సమాజంలో స్త్రీల స్థానం, హోదా ఆధారపడి ఉంటాయని చెబుతుంది. లైంగికత్వం, పిల్లల్నికనడం లాంటివి అచ్చం స్త్రీల సమస్యలే అనుకోకుండా సామాజిక సమస్యలుగా పట్టించుకున్నపుడే సమాజంలోనూ, స్త్రీల స్థానంలోనూ మార్పొస్తుంది. అందువల్ల స్త్రీవాద కవితలు స్త్రీల సొంత అసౌకర్యాల గొడవలనుకుండే పొరపాటు. ఇటువంటి విషయాలను ఓల్గా తన కథల్లో విశ్లేషించారు.

<u>7.ఆర్తి :</u> నవమాసాలు మోసి, కని పెంచిన బిడ్డలపై స్త్రీలకు హక్కు ఇవ్వని పురుష స్వామ్యపు చట్టాలని “ఆర్తి” కథ ఎండగడుతుంది. ఇంకా ఈ కథ పెంపకంలో కొడుకు, కూతుళ్ళ మధ్య చూపే అసమానతల్ని స్త్రీలను ఆడవాళ్ళుగా, మగవాళ్ళను పురుషులుగాను తయారు చేసే జెండరు విధానాన్ని తల్లిదండ్రుల దగ్గర భర్త దగ్గర, స్త్రీకి ఉండే స్వేచ్ఛా రాహిత్యాన్ని విశ్లేషిస్తుంది.

<u>8.పెళ్ళి :</u> “పెళ్ళి” అనే తతంగం నేటి వివాహ వ్యవస్థలో ఎంత హాస్యాస్పదంగా మారిందో వ్యంగ్యంగా చెప్పే కథ. పెళ్ళి, వైవాహిక వ్యవస్థ ఎవరి ప్రయోజనాల కనుగుణంగా రూపొందించబడిందో గుర్తించిన వాటిని ‘ఓల్గా’ పెళ్ళి కథ ద్వారా పరోక్షంగా చావుదెబ్బతీశారు. ఆడవాళ్ళను ప్రేమ, అన్యోన్య దాంపత్యం, మాతృత్వం వంటి పేర్లతో మాయచేసి కట్టుబానిసలుగా పడివుండే భావనలు కలిగించిన పితృస్వామ్యవ్యవస్థ అసలు రూపాన్ని బహిర్గతం చేసారు.

<u>9.భద్రత :</u> భార్యా పిల్లలున్న రాజారావుతో సుజాత సంబంధాన్ని ఏర్పరచుకోవడం, ఆ తర్వాత రాజారావు భార్య ధనలక్ష్మి, సుజాతలు ఒకరినొకరు తెలుసుకోవడం జరుగుతుంది. ‘భద్రత’ అనేది మగవాడి తోడులో లేదని, నిజమైన భద్రతలు వారి జీవితాన్ని వారు నిర్దేశించుకోవడంలో ఉందని చెబుతుంది ‘భద్రత’ కథ.

<u>10.గోడలు :</u> అత్తగా, కోడలుగా వివిధ కౌటుంబిక స్థానాల్లోని స్త్రీల మధ్య సమాజం సృష్టించిన అడ్డుగోడల్ని విభేదాల్ని ‘గోడలు’ కథ వివరిస్తుంది. రేవతి చంద్రిక అత్తాకోడళ్ళు అత్తలు కోడళ్ళను ఏడిపిస్తారని, అత్తపోరు పడలేక కోడళ్ళు ఆత్మహత్యలు చేసుకుంటారని ఎప్పుడో విన్న మాటలు కోడలు చంద్రిక మీద బలంగా ప్రభావం చూపడంతో ఆమె అత్తకు దూరంగా ఉంటుంది. కాని అత్తగారి మంచితనం అర్థమయ్యాక మనం కలిసి ఉందామా అని అత్తను అడుగుతుంది. అత్త లక్షణాలు కొన్ని, కోడళ్ళ లక్షణాలు కొన్ని, ఆడబిడ్డ లక్షణాలు కొన్ని ఇన్నింటిని ఆడవాళ్ళ మీద బలవంతంగా రుద్దిన సమాజం, ఆమెలోని మానవ సహజలక్షణాలను అణచివేస్తుందా? మనుషుల మధ్య ఉండాల్సిన సంబంధాలు ఎంత వికృతమైపోతున్నాయి. నాలుగేళ్ళ పాటు ఇద్దరి మనుషుల మధ్య స్నేహం కుదరలేదంటే మానవ సంబంధాలు ఎంత పాడైపోయాయో! అంటూ అత్తకోడళ్ళ బంధాలలో సమాజం కట్టిన గోడల లక్షణాలను వివరిస్తారు ఓల్గా ఈ కథలో.

<u>11.ఎన్నికలలో:</u> తుపాకీ చూపించి ప్రజల్ని బెదిరించి ఓట్లనూ, అధికారాన్ని ప్రజాప్రతినిధులు సంపాదిస్తే, ఆడవాళ్ళను

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

చూపులతో చంపే అధికారం మగవాళ్ళు సంపాదించారని ఈ సమస్యకు ఈ అధికారానికి మూలం ఏమిటీ, ఎక్కడుందీ అని ప్రశ్నిస్తుంది 'ఎన్నికలలో' అనే కథ.

12.ఏం చెయ్యాలి: ఇద్దరు స్నేహితులు డిగ్రీ చదువు తర్వాత రెండు విభిన్నమైన జీవన మార్గాల్ని ఎన్నుకొని పయనం సాగిస్తారు. పన్నెండేళ్ళ తరువాత కలుసుకుని వాళ్ళిద్దరూ తమ జీవితానుభావాల్ని కలబోసుకుని తమ జీవితాల్లో కొన్ని తేడాలున్నా సంపూర్ణత్వం, సాఫల్యత లేదని తెలుసుకుంటారు. అందుకు గాను కార్మిక వర్గ స్త్రీల నాయకత్వంలో దోపిడికి, పురుషాధిపత్యానికి వ్యతిరేకంగా సాగుతున్న విముక్తి ఉద్యమ స్ఫూర్తితో తాము ఏం చెయ్యాలో నిర్ణయించుకోవడమే "ఏం చెయ్యాలి" కథలోని విషయం.

ఈ విధంగా ఓల్గా గారు ఫెమినిస్టు సిద్ధాంతాన్ని "రాజకీయ కథలు" సంపుటిలో ప్రవేశ పెట్టారు. ఈకథల ద్వారా ఓల్గా గారు అనేక స్త్రీసమస్యల్ని ఎత్తిచూపారు.

సాహిత్యంలో ఒక వ్యక్తి చేసిన కృషిని అంచనా వేసేందుకు ఆకృషి వలన సమాజంలో ఎలాంటి చలనం వచ్చింది. ఆ చలనం వల్ల సమాజంలో, కనీసం భావజాల రంగంలో నైనా ఎటువంటి మార్పులు చోటుచేసుకున్నాయనే విషయాన్ని పరిగణలోని తీసుకోవడం అవసరం. అలాగే ఒక ఉద్యమంలో ఉన్న వ్యక్తి చేసిన కృషివల్ల ఆ ఉద్యమం వేగవంతమవ్వడంలో ఆవ్యక్తి పాత్ర కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఓల్గా రచనలు మొత్తాన్ని ఈ రెండు అంశాల వెలుగులో విశ్లేషించినపుడు ఆమె 1980ల తరువాత, మరీ నిర్ధిష్టంగా చెప్పాలంటే 1990ల నుంచీ సాహిత్యచలనానికి దోహదం చేశారు. ఒక రచయితగా, ఒక ఆలోచనాపరురాలిగా ఆమె చేసిన కృషి ఫలితంగా స్త్రీవాద భావజాలం బలపడింది. తెలుగులో ఆమె స్త్రీవాదాన్ని ఒక తాత్విక శక్తిగా నిలుపగలిగారు.

పాశ్చాత్య ప్రపంచంలో 1970లో సాహిత్యంలో తలెత్తిన లైంగికవిప్లవం, అది ముందుకు తెచ్చిన రాజకీయాలు మొదలైనవి ఓల్గా గారి ఆలోచనాతీరును గణనీయంగా ప్రభావితం చేశాయి. సమాజంలో మనం విడివిడిగా చూస్తున్న అంశాలైన గృహహింస, లైంగికహింస, స్త్రీలపరాధీనత లాంటి విషయాల వెనుక వున్న నిర్దేశాలను పురుషకేంద్రక దృష్టిని ఓల్గా రచనలు బహిర్గతం చేశాయి. అంతకంటే ముందు సామాజిక విశ్లేషణ కేవలం ఉత్పత్తి కేంద్రకంగా కాకుండా పునరుత్పత్తి కేంద్రకంగా కూడా జరగాల్సిన అవసరాన్ని ఓల్గా గారి రచనలు నొక్కిచెపుతాయి.

ఆధునిక తెలుగుసాహిత్యంలో మరీ ముఖ్యంగా స్త్రీవాద సాహిత్యం ఇంతటి ప్రజ్ఞను, విశ్లేషణాశక్తిని, బహుముఖ ప్రతిభను కనపరచినవారు అరుదు. ఒక రచయిత చేసిన కృషి వలన ఆ సమాజ సాహిత్యం ఏస్థాయిలో వేగవంతమయింది, వికసించింది, అనే అంశాలు ఆరచయిత సామర్థ్యాన్ని గురించి అంచనాకు రావటానికి ఆస్కారం కల్పిస్తాయి. ఆ విధంగా చూసినపుడు తెలుగు స్త్రీవాద సాహిత్యం, తద్వారా మొత్తం సాహిత్యం ఆమె పాత్ర ఏ గొప్ప రచయితకూ తీసిపోదు. అందుకే ఓల్గా తెలుగు సాహిత్య పరిణామాన్ని వేగవంతం చేయడంలో కీలక పాత్రవహించారని చెప్పవచ్చు.

ఉపయుక్త గ్రంథసూక్తి:

1. ఓల్గా – రాజకీయ కథలు
2. ఓల్గా కథలు – కథా స్రవంతి
3. తెలుగు సాహిత్య చరిత్ర – ప్రొ॥ వెలమల సిమ్మన్న
4. స్త్రీవాద వివాదాలు – (సంపా) డా॥ ఎస్వీ సత్యనారాయణ
   (సంకలనం) ఎస్. సూర్య ప్రకాష్
5. తెలుగులో కవిత్వోద్యమాలు – తెలుగు అకాడమీ
6. జండర్ స్పృహ – (సంపాదకత్వం) కాత్యయనీ విద్మహే
(ఆధునిక తెలుగు సాహిత్యంలో ప్రతిఫలనాలు)